
తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ గురువారం, 06 జూన్ 2024 పేజీల్-12

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

హైదరాబాద్,జూన్5: పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన పెంచుకోవాలని మంత్రి సీతక్క అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహాత్మా జ్యోతి రావు పూలే ప్రజా భవన్ లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. జీవించడానికి మన పర్యావరణం చాలా ముఖ్యమైనదని అన్నారు. వాతావరణ అనుకూలంగా ఉండే విధంగా మిగతా 2లో..



# హైదరాబాద్‌లో మారిన వాతావరణం

## సాయంత్రం అనూహ్యంగా భారీ వర్షం

హైదరాబాద్,జూన్5: హైదరాబాద్ మహానగరంలో ఉన్నట్లుండి వాతావరణం ఒక్కసారిగా చల్లగా మారిపోయింది. జంటనగరాలలో చాలా ప్రాంతాల్లో మధ్యాహ్నం ఎండవేడి బాగానే ఉండగా, అయితే సాయంత్రం కాగానే ఒక్కసారిగా దట్టమైన మేఘాలు కమ్ముకున్నాయి. దీనితో నగరంలోని అనేక చోట్ల ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఇక జంట నగరలలో కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ, రాయదుర్గం ఇలా అనేక ప్రాంతాల్లో గాలి ఉరుములతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. ఇక సిటీ మరో వైపు చూస్తే.. బంజారా హిల్స్, జూబ్లీ హిల్స్, పంజాగుట్ట, పాత బస్తీ, మలక్ పేట, నాంపల్లి, నారాయణగూడ, బషీర్ బాగ్, అబిడ్స్ ప్రాంతాల్లో కూడా ఎడతెరపి కూడిన వర్షం కురుస్తోంది. దింతో నగరంలోని అధికారులు అప్రమత్తయ్యారు. ముఖ్యంగా వాహనదారులు చాలా జాగ్రత్తగా వాహనాలను నడుపుతూ క్షేమంగా ఇంటికి వెళ్లాలని కోరారు. గత రెండు మూడు రోజులుగా ఉదయంపూట వాతావరణం మిగతా 2లో..

# మోడీపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం

## షుగర్ ఫ్యాక్టరీ తెరిపించేందుకు కృషి: అర్వింద్

నిజామాబాద్,జూన్5: ప్రజలు బిజెపి పట్ల, మోడీపైనా విశ్వాసంతో తనను మరోమారు గెలిపించారని, అందుకు వారికి కృతజ్ఞతలని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. మోడీ నాయకత్వంపై తెలంగాణ ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని అన్నారు. అందుకే గతంలో 4 సీట్లు ఉన్న బిజెపిని 8కి చేర్చారని అన్నారు. నిజాబమాబాద్ పసుపు రైతుల సమస్య తీరిందని అన్నారు. తనను అక్కున చేర్చుకున్న రైతులకు అండగా ఉంటానని అన్నారు. అలాగే షుగర్ ఫ్యాక్టరీ తెరిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. తను ఇచ్చిన మేరకు హామీల అమలుకు కృషి చేస్తానని బుధవారం నాడిక్కడ పార్టీ కార్యాలయంలో మీడియాతో అన్నారు. ఇది మోదీ కుటుంబ విజయమని ఎంపీ ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. మోదీ కుటుంబ మిగతా 2లో..



# పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనదే

## ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్న మంత్రి పొన్నం

హైదరాబాద్,జూన్5: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తన నివాస ఆవరణలో మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే విధిగా ప్రతి పౌరుడు మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. రాబోయే సమాజాన్ని కాపాడటంలో మనమంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పిల్లలకు ప్రతి రోజు మొక్కలకు నీళ్లు పోసే విధంగా అలవాటు చేయాలన్నారు. పర్యావరణాన్ని రక్షిస్తేనే ఆ పర్యావరణం మనల్ని రక్షిస్తుందన్నారు. పర్యావరణాన్ని చెడగొట్టే విధంగా చెట్లు కొట్టవద్దని కోరారు. మొక్కలు నాటకపోవడంతో ప్లాస్టిక్ వాడకం పెరిగి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికే కాలుష్యం పెరిగి క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరిగిపోతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ రాష్టాన్ని పచ్చదనంతో నింపి పర్యావరణాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. కాలుష్యరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.



# కొనసాగుతున్న దోస్త్ ప్రక్రియ

## నేడు డిగ్రీల్లో ఫస్ట్‌ఫేజ్ సీట్ల కేటాయింపు

హైదరాబాద్,జూన్5: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం దోస్త్ రిజిస్ట్రేషన్ల పక్రియ కొనసాగుతోంది. దోస్త్ ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు ఈ నెల 6వ తేదీన జరగనుంది. ఈ మేరకు ఉన్నత విద్యా మండలిలో మధ్యాహ్నం 3 గంటలకు మీడియా సమావేశం ఏర్పాటు చేసి సీట్ల కేటాయింపు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్ లింబాద్రితో పాటు దోస్త్ కన్వీనర్ పాల్గొననున్నారు. రాష్ట్రంలోని 1066 కాలేజీల్లో మొత్తం 4,49,449 సీట్లు అందుబాటులో ఉన్నాయి. మూడు విడతల్లో దోస్త్ పక్రియను పూర్తిచేస్తారు.

# బిఆర్ఎస్ ఛాప్టర్ క్లోజ్

## మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు

హైదరాబాద్,జూన్5: బై బై బీఆర్ఎస్ అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. నాలుగు నెలలకే రెఫరెండం అని ప్రజల్లోకి వెళ్లి ఓటు శాతం పెంచుకున్నామన్నారు. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం గెలుచుకోవడం సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు ఆవేదనలో, బాధలో మిగతా 2లో..

# హైదరాబాద్‌లో మారిన వాతావరణం



మొదటిపేజీ తరువాయి..

వేడిగా ఉన్న సాయంత్రం అయ్యేసరికి వరసలు కురుస్తున్నాయి. దీనితో నగర ప్రజలు కాస్త ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందుతున్నారు. నైరుతి రుతుపవనాలు చురుకుగా కదలడంతో తెలుగు రాష్ట్రాలపై ప్రభావం చూపుతున్నాయి. మూడు రోజుల కిందట నైరుతి రుతుపవనాలు ఏపీలోకి ప్రవేశించాయి.

అదేరోజు అటు ఆంధ్రప్రదేశ్ లో పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. తెలంగాణలోనూ గత మూడు రోజుల నుంచి ఏదో చోట తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షం కురుస్తోంది. హైదరాబాద్ లో బుధవారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి బయలుదేరే సమయంలో వాన పడటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు కొన్ని మార్గాల్లో ఇబ్బంది పడ్డారు. అమీన్‌పూర్, కిష్టారెడ్డిపేట, కూకట్ పల్లి, లింగంపల్లి, కొండాపూర్, మాదాపూర్, నిజాంపేట తదితర ప్రాంతాల్లో వర్షం దంచికొడుతోంది. సరూర్ నగర్, సైదాబాద్ లలో వర్షం పడుతోంది. అటు మియాపూర్ నుంచి ఇటు వనస్థలిపురం వరకు సికింద్రాబాద్, హైదరాబాద్ వ్యాప్తంగా మరికొన్ని గంటలపాటు వర్షం కురుస్తుందని తెలంగాణ వెదర్ మ్యాన్ తెలిపారు. నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం దక్షిణ ఆంధ్రప్రదేశ్ దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టానికి 3.1 నుంచి 4 కిలో మీటర్ల ఎత్తులో విస్తరించి ఉంది. దీని ప్రభావం, నైరుతి రుతుపవనాల వ్యాప్తితో మరో రెండు, మూడు రోజులు తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు కురవనున్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వర్ష సూచన ఉన్న జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసి ప్రజల్ని అప్రమత్తం చేశారు. సిద్దిపేట, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, కామారెడ్డి జిల్లాల్లోనూ వర్షం కురిసే అవకాశం ఉందని వెదర్ మ్యాన్ అంచనా వేశారు. ఈ జిల్లాలతో పాటు మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షం కురవనుంది. జీహెచ్ఎంసీ ప్రాంతాల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చే సమయంలో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.

# మోడీపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం

మొదటిపేజీ తరువాయి..

సభ్యులైన ఎమ్మెల్యేలు, జిల్లా, మండల నేతలు, మోర్చా నాయకులు, బూత్‌స్థాయి కార్యకర్తలు ఇలా ప్రతి ఒక్కరు కష్టపడి గెలిపించారన్నారు. రైతులు, యువత, అన్నివర్గాలు ఓట్లేసి బలపరిచారని, ముఖ్యంగా మహిళలకు చేతులెత్తి దండం పెట్టడంతో పాటు పాదాభివందనం చేస్తున్నానని చెప్పారు. తనకంటే ఎక్కువగా నాయకులు, కార్యకర్తలు కష్టపడ్డారని పేర్కొన్నారు. ఇది బృంద విజయమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిచామన్నారు. భారీ మెజారిటీతో పార్టీ ఎదుగుదలకు పునాది పడిందన్నారు. మూడోసారి నరేంద్ర మోదీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారని చెప్పారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి కార్యకర్త సంబరాలు చేసుకోవాల్సిన తరుణమిదన్నారు. భాజపా తన సిట్టింగ్ సీటు నిజామాబాద్ లోక్‌సభ స్థానాన్ని నిలబెట్టుకొంది. ఆ పార్టీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ఇక్కడి నుంచి వరుసగా రెండోసారి విజయం సాధించారు. ఆయన తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిపై 1,09,241 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. అర్వింద్‌కు 5,92,318 ఓట్లు రాగా.. జీవన్‌రెడ్డికి 4,83,077 ఓట్లు పోలయ్యాయి. గత ఎన్నికల్లో భారాస అభ్యర్థి కవితపై 70 వేల పైచిలుకు ఓట్ల తేడాతో గెలుపొందిన అర్వింద్, ఈసారి మెజార్టీని మరో 40 వేలు పెంచుకున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో మాదిరిగానే నాలుగు అసెంబ్లీ స్థానాల పరిధిలో పెద్ద సంఖ్యలో ఆధిక్యం సాధించారు. నిజామాబాద్ రూరల్, కోరుట్ల, బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల్లో ప్రత్యర్థి పార్టీల అంచనాలు తారుమారు చేశారు. నిజామాబాద్ అర్బన్‌లో మాత్రం ఆయన అనుకున్న స్థాయిలో ఓట్లు రాలేదని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



# బీఆర్ఎస్ ఛాప్టర్ క్లోజ్

మొదటిపేజీ తరువాయి..

ఉన్నారన్నారు. కేసీఆర్ బస్సు ఎక్కి తిరిగినా డిపాజిట్లు కూడా రాలేదన్నారు. బీఆర్ఎస్ అధ్యాయం ముగిసిందని.. కేసీఆర్ తన పార్టీ క్లోజ్ చేసుకుంటే మంచిదన్నారు. ఈ రిజల్ట్‌తో మాలో ఆత్మ విశ్వాసం పెరిగిందన్నారు. ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా మా టీమ్ లీడర్ రేవంత్ నాయకత్వంలో క్లీన్ స్వీప్ చేస్తామన్నారు. 15 ఏళ్ల అధికారంలో తామే ఉంటామని కోమటిరెడ్డి వెల్లడించారు.

## జొన్నలు కొనుగోలు చేయకపోతే నిరసనలు చేపడతాం

అల్లాదుర్గం జూన్ 05 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం. జొన్నలు కొనుగోలు చేసేంతవరకు కొనుగోలు కేంద్రం నుండి వెళ్లే ప్రసక్తి లేదని ఆ గ్రామాల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



అల్లాదుర్గం రైతు వేదిక వద్ద బుధవారం జొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఆరుగాలం పండించి ధాన్యం విక్రయించడానికి వచ్చిన తమకు అధికారులు, ప్రభుత్వం అన్యానికి గురి చేస్తున్నారని, గత మూడు రోజులుగా కొనుగోలు కేంద్రం మూసి వేయడంతో తమ పరిస్థితి ఏమిటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరికి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పల్లెగడ్డ నరసింహులు సంఘీభావం తెలిపారు. కొనుగోలు కేంద్రం నుండి పిఎసిఎస్ చైర్మన్ దుర్గా రెడ్డికి ఫోన్ ద్వారా రైతుల సమస్య తెలపగా, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఆపు చేసిందని తాము ఏమి చేయలేమని సమాధానం ఇస్తున్నారని, దీంతో రైతులు ఆందోళన గురవుతున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా మిగిలిన రైతుల ధాన్యాన్ని విక్రయించాలని లేనియెడల ఆందోళనలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## క్రీడా కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలి

- సిఐటియు నాయకులు నర్సిరెడ్డి, బ్రహ్మయ్య, చందు నాయక్
- క్రీడా ప్రాంగణంలో నల్ల బ్యాడ్జీలతో కార్మికుల నిరసన
- కార్మికుల బెదిరింపును సిఐటియు తీవ్రంగా ఖండిస్తుంది

**యాచారం జూన్ 05 (ప్రజాజ్యోతి):** క్రీడా ప్రాంగణంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ విధులు నిర్వహిస్తున్న కార్మికులను మేనేజర్లు బెదిరించడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తోందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి, బ్రహ్మయ్య, మండల




కన్వీనర్ చందు నాయక్ అన్నారు. మండల పరిధిలో గున్గల్ లోని క్రీడా వ్యవసాయ పరిశోధన కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే క్రమబద్ధీకరించాలని సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం కార్మికులతో కలిసి పరిశోధన కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ సమస్యలను పరిష్కరించాలని నిరసన, ఆందోళన వ్యక్తం చేసే హక్కు కార్మికులకు ఉందని, నల్ల బ్యాడ్జీలు ధరించి ఫామ్ లోకి వస్తే మీ ఉద్యోగం తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడడం ఏ విధంగా సమంజసం అన్నారు. 30 ఏళ్లుగా కార్మికులు పనిచేస్తున్నారని కాంట్రాక్ట్ కార్మికులందరినీ క్రమబద్ధీకరించి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలన్నారు. కార్మికులకు యూనిఫామ్ ఐడెంటి కార్డులు ఇవ్వడంతో పాటు కనీస బోనస్ 8.33 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరసనలో యూనియన్ అధ్యక్షులు రాములు నాయకులు బాలకృష్ణ, శివుడు, ఏ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సన్ రోహి హాస్పిటల్ ప్రారంభించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

జహీరాబాద్, జూన్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గ పట్టణ పరిధిలోని సన్ రోహి హాస్పిటల్





ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభిచారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యంపి అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్,కాంగ్రెస్ నాయకులు ఇతర పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మొదటిపేజీ తరువాయి..

పర్యావరణం పట్ల శ్రద్ధ వహించడం ముఖ్యంమని అన్నారు. అంతేకాకుండా గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలను నివారించడానికి వివిధ నివారణ చర్యలను కూడా చేపట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ పై ప్రజలకు అవగాహన పెంచుకోవాలని కోరారు. అప్పుడప్పుడు మొక్కలు నాటి పర్యవరణ రణలో భాగస్వాములు కావాలని కోరారు. గ్లోబల్ వార్మింగ్ తగ్గించుకోవడం కోసం పర్యావరణాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యం, మనుగడకు, భవిష్యత్తు తరాలకు ప్రాథమిక అవసరం అని గుర్తు చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు మొక్కలు నాటి పాఠశాల వాతావరణంలో పచ్చదనాన్ని నెలకొల్పాలని అన్నారు.



## కిడ్నాప్ కేసులో ముగ్గురుకి రిమాండ్, ఒకరు పరారిలో



**జహీరాబాద్, జూన్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )** భరత్ నగర్ కు చెందిన నాల్గురు వ్యక్తులు మంగళవారం మధ్యాహ్నం కిడ్నప్ చేసి ఇనుప రాడ్ తో బలంగా కొట్టి చంపడానికి ప్రయత్నించిన నేరస్తులు, మహమ్మద్ ఖదీర్ తండ్రి మన్సూర్, (2) షేక్ ఇర్ఫాన్, (3) మహమ్మద్ అహ్మద్, మహమ్మద్ జామీర్ పాషా మరి కొంత మంది కలిసి అల్గోల్ గడ్డ వద్ద దిడ్గిబాయి లక్ష్మారెడ్డి తండ్రి పెంటరెడ్డి, అందజా 34 సం.రాలు, కులం, రెడ్డి , వృత్తి: వ్యవసాయం,గ్రామ వాసి అల్గోల్, ను కిడ్నాప్ చేసి అతన్ని ఇనుప రాడుతో మేడపై కొట్టి అతనిపై హత్యాయత్నం కు ప్రయత్నించగా వారి నుండి తప్పించుకొని పారిపోయిన లక్ష్మా రెడ్డికి బలమైన రక్తగాయలు అయినట్లు పట్టణ సిఐ అర్. రవి తెలిపారు. కేసు నమోదు చేసి మొదటి నేరస్తుడు మహమ్మద్ ఖదీర్ పరారిలో ఉన్నాడని (2) షేక్ ఇర్ఫాన్ (3) మహమ్మద్ అహ్మద్, (4) మహమ్మద్ జామీర్ పాషా లను అరెస్ట్ కోర్టు లో హాజరు పర్చిన అనంతరం జడ్జి రిమాండ్ కు తరలించమని తెలిపారు.

# పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులకు ఆహ్వానం

● ఉపాధి హామీ పథకం నుండి డబ్బులు ● జమ్మికుంట ఎంపీడీవో భీమేష్



**జమ్మికుంట,జూన్5( ప్రజా జ్యోతి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద 2024-2025 సంవత్సరంలో పండ్ల తోటల పెంపకానికి అర్హులైన రైతులు దరఖాస్తులు చేసుకోవాలని జమ్మికుంట మండల ఎంపీడీవో కే భీమేష్ ఒక ప్రకటనలో తెలిపారు...దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు ఎస్సీ, ఎస్టీ ,చిన్న సన్నకారు రైతులు ,5 ఎకరాల లోపు ఉన్న పట్టాదారులు , మొత్తం కుటుంబ సభ్యులది కలిపి ఉపాధి జాబ్ కార్డు కలిగిన వారు, బోరు బావి కరెంట్ కలిగి ఉన్నవారు అర్హులని ఆయన తెలిపారు.

● **దరఖాస్తు చేసుకోవడానికి అవసరం అయిన పత్రాలు:**

1)రైతు దరఖాస్తు పత్రం, 2)పట్టా పాస్బుక్ జిరాక్స్, 3)బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్, 4)ఆధార్ కార్డు జిరాక్స్, 5)ఉపాధి జాబ్ కార్డ్ జిరాక్స్, 6)పాన్ కార్డు జిరాక్స్, 7)పాస్పోర్ట్ సైజు ఫోటోలు 3, 8)గ్రామపంచాయతీ తీర్మానం పైన తెలిపిన పత్రాలు తమ గ్రామ పంచాయతీ సెక్రెటరీ లేదా ఏఈఓ ,లేదా ఏపీఓ ఈజీఎస్ కి సమర్పించాలనీ తెలిపారు.

● **ఈ పండ్ల తోటలు పెంచాలి:**

1, మామిడి 2, జామ 3, నిమ్మ 4, దానిమ్మ 5, సీతాఫలం 6, మునగ 7, కొబ్బరి (గట్ల వెంబడి మాత్రమే) 8, డ్రాగన్ ఫ్రూట్, (కేవలం అర్ధ ఎకరా మాత్రమే)9, సపోటా 10, ఆయిల్ ఫామ్ 11, బత్తాయి 12, అల్లనేరేడు వంటి పండ్ల తోటలు పెంచుకోవాలని తెలిపారు. పండ్లతోటలు పెంచుకోవడానికి గుంతలు తీయుటకి మొక్కలు నాటడానికి మొక్కకు ఊత కర్ర కట్టడానికి మొక్క కొనుగోలుకు ఎరువులు వేయడానికి నెలనెలా పర్యవేక్షణ చేయుటకు ఇలా 1-3 సంవత్సరాల వరకు యజమాన్యం డబ్బులు 100% ఉపాధి హామీ పథకం నుండి ఇస్తారనీ, ఉద్యానవన శాఖ ద్వారా మైక్రో ఇరిగేషన్ ఉంటుందనీ ఆయన పేర్కొన్నారు...

# పవన్ కళ్యాణ్ గెలుపు సంబరాలలో జన సైనికులు

– టిడిపి కూటమి విజయంలో జనసేన కీలక పాత్ర
– ప్రజాస్వామ్య పరిరక్షణ టిడిపి జనసేన కూటమిల లక్ష్యం
– చేవెళ్ల అసెంబ్లీ ఉపాధ్యక్షుడు లకడారం నర్సింలు




**చేవెళ్ల జూన్ 06(ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 60 వేల భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో జనసేన చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ దర్శన్, ఉపాధ్యక్షుడు నర్సింలు ఆధ్వర్యంలో జనసైనికులు ర్యాలీ నిర్వహించి టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. జనసైనికులు పవన్ కళ్యాణ్ జిందాబాద్ అని నినాదాలతో షాబాద్ మండల ప్రాంతం దద్దరిల్లింది. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆంధ్రలో ప్రజాస్వామ్య పరిరక్షణ టిడిపి జనసేన కూటమితో సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాదగిరి, మండల ఉపాధ్యక్షుడు కుర్వ నరసింహులు, యూత్ అధ్యక్షుడు గడ్డం శివ, ఉపాధ్యక్షుడు జక్కని నవీన్, మల్లేష్, బాలరాజు, రాజు శివకుమార్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# స్వాధార్ హోమ్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**జమ్మికుంట, జూన్5( ప్రజా జ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేష్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని స్వాదార్ హోమ్ లో మొక్కలను నాటారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు కార్బన్ డై యాక్సైడ్ ను గ్రహించి మన జీవితానికి కావలసిన ఆక్సిజన్ ని అందిస్తాయని ప్రతి మనిషి ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించాలని, వృక్షో రక్షిత రక్షితః వృక్షాలను మనం రక్షిస్తే మనల్ని వృక్షాలు రక్షిస్తాయని ఈ సందర్భంగా తెలిపారు.. ఇప్పుడు వాతావరణం లో వస్తున్న మార్పులకి మనము వృక్షాలని నిర్లక్ష్యం చేయడమే కారణమని తెలిపారు..ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి తో పాటు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, స్వాదార్ హోమ్ నిర్వాహకులు పాల్గొన్నారు..

# మన్భూమ్ యాజమాన్యం మొండివైఖరి నశించాలి

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ జూన్ 5(ప్రజా జ్యోతి )** గాజులరామారం డివిజన్ పరికిచెరువు ఆనుకొని కొద్దిస్థలం ఎఫ్ టి ఎల్ లో అక్రమంగా నిర్మాణం సాగించడమే కాకుండా నిర్మాణం చేసిన సెంట్రింగ్ వారికి డబ్బులు ఇవ్వకుండా తిరిగి ఇవ్వాలని దౌర్జన్యం చెయ్యడం అన్యాయమని వెంటనే వారికి రావాల్సిన బకాయిల చెల్లించాలని భవన నిర్మాణ కార్మికులు మన్భూమ్ నిర్మాణం ఎదురుగా నిర్వహిస్తున్న ఆందోళనలో పాల్గొని మద్దతు తెలపడం జరిగింది.న్యాయం జరిగేంత వరకు కార్మికులకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కోశాధికారి సదానంద్, భవన నిర్మాణ నాయకులు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# ఔట్లుక్ మ్యాగజైన్‌తో డ్యూరెక్స్ ప్రత్యేక సహకారం

**హైదరాబాద్, జూన్ 05 (ప్రజా జ్యోతి) :** ప్రత్యేకమైన ప్రైడ్ మంత్ సంచిక కోసం ఔట్లుక్ మ్యాగజైన్ తో డ్యూరెక్స్ ప్రత్యేక సహకారం ప్రకటించటం హర్షణీయం అని ఎల్జీబీటీక్యూఐఏ ప్లస్ కమ్యూనిటీ ప్రతినిధులు సుశాంత్ దివ్గికర్, ఆలోక్ వర్మ, ద్యుతీ చంద్, త్రినేత్ర హల్దర్ గుమ్మరాజులు బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఔట్లుక్ పత్రిక ప్రత్యేక సంచికతో ఎల్జీబీటీక్యూఐఏ ప్లస్ కమ్యూనిటీని డ్యూరెక్స్ టీబీటీటీ సెలబ్రేట్ చేసుకుంటుందని తెలిపారు. లైంగిక ఆరోగ్యం, సంక్షేమాలను ప్రోత్సహించటం పట్ల నిబద్ధత కలిగిందిగా డ్యూరెక్స్ అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచిందని తెలిపారు. ఎల్జీబీటీక్యూఐఏ ప్లస్ కమ్యూనిటీ సాధించిన విజయాలపై సంబరాలు జరుపుకోనున్నట్లు తెలిపారు. జాతీయ మానవ హక్కుల కమీషన్ చైర్ పర్సన్ అరుణ్ కుమార్ మిశ్రా, ప్రముఖ ట్రాన్స్ జెండర్ హక్కుల యాక్టివిస్ట్ లక్ష్మీ నారాయణ్ త్రిపాఠి, ప్రముఖ పాత్రికేయులైన అశోక్ రో కవి వంటి ప్రముఖుల నుండి మ్యాగజైన్లో గెస్ట్ కాలమ్స్ ప్రచురించ బడనున్నాయని తెలిపారు.

# మృతిని కుటుంబానికి రైస్ బ్యాగులు అందజేత

● భక్తితో పాటు స్నేహానికి నిలువెత్తు నిదర్శనం ● అండగా నిలిచిన హనుమాన్ భక్తులు



**జమ్మికుంట, జూన్5(ప్రజా జ్యోతి):** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన పొన్నం రాజు గౌడ్ 37 సంవత్సరాలు గత కొన్ని నెలల క్రితం మరణించగా అదే గ్రామానికి చెందిన కొంతమంది హనుమాన్ భక్తులు మృతుని కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేశారు... ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు మాట్లాడుతూ పొన్నం రాజు గత కొన్ని సంవత్సరాలుగా తమతో హనుమాన్ మాల ధరించి భక్తి భావంతో ఉండేదని, ప్రతి పనిలో తమకు చేదోడు వాదోడుగా నిలుస్తూ అందరితో కలిసి ఉండేవాడని గత కొన్ని నెలల క్రితం అప్పుల బాధ తట్టుకోలేక ఉరివేసుకొని చనిపోవడం బాధాకరం అని, రాజు కి భార్యా తో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని వారికి అండగా ఉండేందుకు హనుమాన్ భక్తులు కొంత డబ్బు జమ చేసి వారికి బియ్యం అందజేశామని తెలిపారు.. భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు బలబత్తుల సురేష్, కొంరాజు తిరుపతి, రమేష్, సారంగం రాంబాబు, రాజు, కుమార్, రాములు, సంపత్, శ్రీనివాస్, రాజేందర్, కుమారస్వామి,ఇతర స్వాములు, బాల స్వాములు పాల్గొన్నారు..

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కేశంపేట జూన్ 4 ప్రజా జ్యోతి** కేశంపేట మండల పరిధిలోని పోమల్లపల్లి గ్రామంలో ఇటీవల అబ్బే లక్ష్మమ్మ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కేశంపేట మండల జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ యాదవ్ మాజీ ఉపసర్పంచ్ హన్మగల రమేష్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# డిబిఎస్ బ్యాంక్ ఇండియాతో మారుతి భాగస్వామ్యం



**హైదరాబాద్, జూన్ 05 (ప్రజా జ్యోతి) :** డీలర్ ఇన్వెంటరీ ఫండింగ్ కోసం డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్తో అవగాహన ఒప్పందం(ఎంఓయు) కుదుర్చుకున్నట్లు మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్(ఎంఎస్ఐఎల్) ప్రతినిధులు బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుటూ ఈ కొత్త కూటమి దేశవ్యాప్తంగా ఉన్న 3863 మారుతి సుజుకి సేల్స్ అవుట్లెట్లకు సమగ్ర ఇన్వెంటరీ ఫండింగ్ ఎంపికలను మరింత మెరుగు పరుస్తుందన్నారు. మార్కెటింగ్ అండ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ, మార్కెటింగ్, సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నొబుటక సుజుకి, అలైడ్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ కమల్ మహ్తో, ఎంసీఐఎల్ నుండి మారుతి సుజుకి ఫైనాన్స్, డ్రైవింగ్ స్కూల్ జనరల్ మేనేజర్ విశాల్ శర్మ సమక్షంలో ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయన్నారు. ఈ సమావేశంలో డిబిఎస్ బ్యాంక్ ఇండియా ఎండీ, సిఇఒ సురోజిత్ షోమ్, గ్లోబల్ ట్రాన్సాక్షన్ సర్వీసెస్, ఎస్ఎమ్ఈ, సంస్థాగత బాధ్యతల ఎండీ, హెడ్ దివ్యేష్ దలాల్ ఉన్నారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన రవికుమార్ యాదవ్, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి, జూన్,05 (ప్రజాజ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ గా గెలవడం పట్ల శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లు, బిజెపి సీనియర్ నాయకులు హర్షం వ్యక్త%శీ% చేశారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ లో బాణాసంచా కలుస్తూ స్వీట్లు పంచి సంబరాలు చేశారు. విశ్వేశ్వర్ రెడ్డి గెలుపులో పాలు పంచుకున్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో అవినీతిని రహిత రక్షణాత్మక,అభివృద్ధి జాతీయవాధ నాయకత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారని అన్ని అన్నారు,దేశం లో మరోసారి మోడీ హ్యాట్రిక్ సాధించి ప్రధాని అవుతున్నందున శుభాకాంక్షలు తెలియ జేస్తున్నట్లు అయన పేర్కొన్నారు. ఈ ఎన్నికలలో విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

– పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటాలి

– అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలక్ష్మి



**చేవెళ్ల జూన్ 05(ప్రజా జ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని చేవెళ్ల మండల కేంద్రం అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడి సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. పర్యావరణం బాగుంటేనే ప్రతి ఒక్కరూ క్షేమంగా ఉంటారన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి మొక్కలు నాటి కాలుష్యాన్ని నిర్మూలిద్దాం అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. చెట్లు ఉంటేనే వర్షాలు పడతాయని చెట్లను నరకడం మహా పాపమన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గర్భిణీ స్త్రీలతో తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యూటి ఆఫియా, జంగమ్మ ఏడబ్ల్యూహెచ్ అపరంజి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ



**చేవెళ్ల జూన్ 05(ప్రజా జ్యోతి):** చేవెళ్ల లోక్ సభ స్థానం నుండి భారీ మెజార్టీతో విజయం సాధించిందిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నా గెలుపు కోసం గడప గడపకు ప్రచారం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకుల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. త్వరలో ఎస్సీ వర్గీకరణ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో జరుగుతుందని అన్నారు. ఎమ్మార్పీఎస్ కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, హరిష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసిన మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జూన్ 5(ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎనిమిది పార్లమెంట్ స్థానాలు గెలిచిన సందర్బంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి జూబ్లీ హిల్స్ లోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి , కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

– రంగారెడ్డి జిల్లా డిఈఓ సుసింద్రరావుకి వినతి

– టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్



**మహేశ్వరం, జూన్ 05, (ప్రజా జ్యోతి )** కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు ప్రభుత్వ నియమాలను పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ రంగారెడ్డి జిల్లా డిఈఓ సుసింద్రరావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూకార్పొరేట్ కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలల యజమానులు ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా అనగా అధిక ఫీజులు వసూలు చేయుట,ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్స్ బూట్లు, అమ్ముటం,సరైన కట్టడాలు లేకుండా ఇనుప షెడ్యూల్లో పాఠశాలలో నడుపుట,బిఈడి క్వాలిఫైడ్ టీచర్స్ తో కాకుండా ఇంటర్ టెన్త్ పాసైన ఉపాధ్యాయులతో బోధన,ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని అన్నారు. శంషాబాద్ మండలంలో పాఠశాలల పర్యవేక్షణలో భాగంగా జూకల్ లో డిఈఓకి, ఎంఈఓ రాంరెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీసాల వంశీ, దర్శన్, వెంకట్, కమిటీ సభ్యులు వంశీ, సచిన్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని సన్మానించిన సిద్దాపూర్ మాజీ సర్పంచ్ బాలయ్య



**నందిగామ, జూన్ 05(ప్రజాజ్యోతి):** మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డిని కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బాలయ్య సన్మానించారు. ఆయనతోపాటు కుమారుడు మహేష్, కుమార్ తదితరులు ఉన్నారు. శాలువాతో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా సన్మానించారు. భవిష్యత్తులో రాజకీయంగా మరి ఎంతో అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ ప్రాంత అభివృద్ధికి తమ వంతు సహకారం అందించి ప్రజలకు సాయం చేయాలని కోరారు.

## ఇళ్ళ స్థలాల కోసం స్టాలిన్ నగర్‌లో పేద కూలీమహిళల మౌన పోరాటం



**శేరిలింగంపల్లి, జూన్ 05 (ప్రజాజ్యోతి):** వివిధ ప్రాంతాల నుండి పొట్ట కూటి కోసం నగరం వలస వచ్చిన పేద ప్రజలు నగరంలో గత ఇరవై ఏళ్లుగా కూలీ పనులు చేసుకుంటూ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న వారు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్ రూమ్ లు అంటూ ఆశలు చూపి ఊరిస్తుంది తప్పా నిజమైన పేద ప్రజలకు స్వంత గూడు కళ ను నిజం చేయడం లేదు అని తమ నిరసనను వ్యక్తం చేశారు.మహిళా నాయకురాలు సంగీత ఆధ్వర్యంలో మియపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ సర్వే నెంబర్ 100,101 లో గల ప్రభుత్వ భూమిలో బుధవారం పెద్ద ఎత్తున మహిళలు వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చి మౌన పోరాటం చేశారు.అనంతరం హెచ్.ఎం.డి.ఏ అధికారులు మియాపూర్ పోలీస్ స్టేషన్ ఆఫీసర్ దుర్గా రామలింగ ప్రసాద్, ఎస్సై రాజు సిబ్బంది తో కలిసి మౌన పోరాటం చేస్తున్న మహిళలతో మాట్లాడుతూ 100,101 సర్వే నెంబర్ భూమి ప్రైవేట్ వ్యక్తుల, ప్రభుత్వము కి సంబంధించిన కేసు సుప్రీం కోర్టులో కొనసాగుతుంది అని అతిక్రమించి గుడిసెలు వేస్తే చట్టరీత్యా కేసులు నమోదు చేసి జైలు కి పంపడం జరుగుతుంది అని వారిని హెచ్చరించారు.ఇళ్లు లేని పేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పథకం కోసం ఎమ్మార్వో కి అర్జీ పెట్టుకుని ఇల్లు సాధించుకోవాలి తప్పా ఇలాంటివి చేయడం మంచిది కాదని సూచన చేశారు.అనంతరం సంగీత మాట్లాడుతూ 20 ఏళ్లుగా నగరంలో అద్దె ఇళ్లలో జీవిస్తున్న నిరుపేద ప్రజలకి గత ప్రభుత్వాలు ఇందిరమ్మ ఇళ్లు, కెసిఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇస్తాం అని ఊరిస్తూ కాలం గడిపారు తప్పా చిత్త శుద్ధి లేదని అందుకే ప్రభుత్వ భూమి లో పేదలకు ప్రభుత్వం 60 గజాల స్థలాన్ని కేటాయించాలని ఆమె కోరారు. కంపెనీల పేరు తో బడా పారిశ్రామిక వేత్తల కి వందలాది ఎకరాలు ధారదత్తం చేస్తున్న ప్రభుత్వం ఈ పేదల గోడును పట్టించుకుని వారికి గృహ వసతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూలీలు పేద ప్రజలు మహిళలు రోడ్లపై చిన్న చిన్న వ్యాపారం చేస్తున్న వారు ఇళ్లల్లో పనిచేస్తున్న వారు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కేశంపేట జూన్ 4 ప్రజా జ్యోతి** కేశంపేట మండల పరిధిలోని నిడద వెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు 2007 2008 సంవత్సరంలో కలిసి చదువుకున్న విద్యార్థులు సమావేశమై తమ తీపి గుర్తులను గుర్తు చేసుకున్నారు బాల్యంలో కలిసి చదువుకొని నేడు వివిధ వృత్తుల్లో కొనసాగుతూ ఈరోజు ఒకేచోట కలుసుకొని తమ జ్ఞాపకాలను పంచుకున్నారు ఒకరినొకరు ఆత్మీయ సమ్మేళనం చేసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా వీరికి చదువు చెప్పిన ఉపాధ్యాయులు శ్రీరాములు అమరేశ్వర్ రామాచారి రవికాంత్ సర్పంచ్ మల్లేష్ అనే గురువులకు కృతజ్ఞతలు తెలిపి వారిని పూలదండలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని మీడియాని ఆశ్రయించారు కాంట్రాక్టర్

- కార్మికుల రక్తం పిడుస్తున్న మనుభూమి యజమాన్యం
- టిఆర్ యాదవ్ కాంట్రాక్టర్‌పై మనుభూమి యాజమాన్యం దౌర్జన్యం మొండి వైఖరి నశించాలి
- తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర అధ్యక్షుడు చిన్నారావు



**కుత్బుల్లాపూర్ జూన్ 5(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ పరికి చెరువు ఆనుకొని ఎఫ్ టి ఎల్ స్థలం వివాదంలో నిర్మాణం సాగించడమే కాకుండా నిర్మాణం చేసిన సెంట్రింగ్ వారికి డబ్బులు ఇవ్వకుండా తిరిగి వారి పనిముట్లపై దౌర్జన్యం చెయ్యడం, టిఆర్ యాదవ్ కాంట్రాక్ట్ పనిముట్లు ఇవ్వబడదని దౌర్జన్యం చేయడం. అన్యాయమని వెంటనే వారికి రావాల్సిన బకాయిల చెల్లించాలని భవన నిర్మాణ కార్మికులు మనుభూమి నిర్మాణం సంస్థ ముందు కార్మికులంతా ఆందోళన నిర్వహించారు. బుధవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిన్నారావు పాల్గొని మద్దతు తెలిపారు. న్యాయం జరిగేంత వరకు కార్మికులకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మనభూమి నిర్మాణ సంస్థ కార్మికులకు, కాంట్రాక్టర్ ఇవ్వాల్సిన డబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ ఇతర రాష్ట్రం కావడంతో ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని హెచ్చరించారు. అతనికి ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించి న తర్వాతనే ఇతరులకు కాంటాక్ట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కష్టజీవుల డబ్బులు ఉంచుకుంటే నిర్మాణ పనులు నిలిపిస్తామని హెచ్చరించారు. సుమారు కోటి రూపాయల వరకు కార్మికుల బత్యాలు చెల్లించాలని కోరారు. పనుల నిర్వాసిస్తుండగా బలవంతంగా బయటికి గెంటేయడం సరైన కాదని ఇది కార్మిక లోకానికి అవమానకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే డొక్కానిండని పేదల డబ్బులు వెంటనే ఇవ్వాలని లేనిచో కోర్టు కెళ్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు చిన్నారావు కోశాధికారి సదానంద్, మధుసూదన్ రెడ్డి, తోకల నాగేష్ రెడ్డి, సంపత్ రెడ్డి, డేనియల్, టీఆర్ యాదవ్, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణం కోసం పారిశ్రామిక వ్యర్థాలను నియంత్రించాలి

– గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి పిలుపు



**హైదరాబాద్, జూన్ 05 (ప్రజా జ్యోతి) :** పంచ భూతాలను పరిరక్షించినప్పుడే మానవ మనుగడ సాధ్యం అని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం నగరంలో గాంధీయన్ బిఈడి కాలేజీలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేందర్ రెడ్డి, ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణలు విచ్చేసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేకించి ఒక రోజు అంటూ రావడం దురదృష్టకరమన్నారు ప్రతినిత్యం ప్రకృతితో మమేకమై మన అవసరాలను తీర్చుకుంటున్న మనం పర్యావరణ విధ్వంసానికి కారకులం కానీ ఆ విషయాన్ని మర్చిపోయి అభివృద్ధి పేరుతో అడవుల నరికేయడం, మొక్కుబడిగా మొక్కలు నాటడం, సంవత్సరానికి ఒక రోజు ఉపన్యాసమివ్వడం ఇలా కాకుండా ప్రతి ఒక్కరు ప్రతి సందర్భంలోనూ మొక్కలు నాటే అలవాటు చేసుకోవాలన్నారు. గత వంద సంవత్సరాల క్రితం చూసినట్లయితే ప్రతి ఇంట్లో పండ్ల మొక్కలు ఔషధ మొక్కలు నీడనిచ్చే మొక్కలు తప్పకుండా పెంచుకునేవారన్నారు. సహజ వనరులైన గాలి నీరు భూమి, ఆకాశం, ఉష్ణము వీటిని కలుషితం చేసి మనిషి విలవిలాడుతున్నాడని అన్నారు. మనం విజ్ఞతను కోల్పోయి ప్రవర్తిస్తున్నామని, ఆరోగ్యం విషయంలో మంచి ఆసుపత్రి ఎక్కడుందని వెతుక్కుంటున్నాం తప్ప అనారోగ్యానికి కారణమవుతున్న అమ్మలాంటి భూమాత అనారోగ్యం పాలయ్యిందన్నారు. ఆ అమ్మ నుంచి వస్తున్న ఆహార ధాన్యాలు విషతుల్యమై మనం అనారోగ్యం పాలవుతున్నాం అని, ఆయుర్దాయం తగ్గిపోయిందని గుర్తించలేక పోతున్నామన్నారు. మనిషి మనుగడ కోసం సమస్త జీవకోటికి హాని కలిగించకుండా మొక్కలు నాటడం స్వయం పర్యవేక్షణలో సంరక్షించడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరిస్తేనే పర్యావరణం రక్షించబడి శీతోష్ణస్థితి సమతుల్యంగా ఉంటుందని అన్నారు. వాహనాల కాలుష్యం మితేన్ గ్యాస్ వాడకం, ప్లాస్టిక్ కవర్ల వినియోగం, భూమిలో వాడే రసాయనాలు వాడకం పారిశ్రామిక వ్యర్థాలను నియంత్రించాలని అశ్రద్ధ వహిస్తే 2030నాటికి ఇదే పరిస్థితి కొనసాగితే మనిషిలో మార్పు రాకపోతే సగానికి పైగా జనాభా అనేక విపత్తులను ఎదుర్కొనవలసి రావచ్చన్నారు. జల సంరక్షణకు ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత, ఓ పన్నెండు మొక్కలు తప్పకుండా నాటి సంరక్షించుకోవడం అనివార్యమన్నారు. గాంధీ సంస్థల ఆధ్వర్యంలో 2000 మొక్కలు నాటడం జరిగిందన్నారు. భూసారం పెంపుకోసం కృషి చేయాలన్నారు. మూడు దశాబ్దాలుగా గాంధీ సంస్థల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, ఎన్జీఓస్ స్టేట్ కన్వీనర్ పర్యావరణమిత్ర డాక్టర్ టి సురేందర్, గాంధీయన్ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కృష్ణయ్య, డాక్టర్ వై.ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని సన్మానించిన నందిగామ మండల టిఆర్ఎస్ నాయకులు

**నందిగామ, జూన్ 05(ప్రజాజ్యోతి):** ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నవీన్ రెడ్డికి నందిగామ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని వారు ఆకాంక్షించారు.. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని కలిసిన వారిలో నందిగామ మండల టిఆర్ఎస్ నాయకులు తాండ్ర గోపాల్ రెడ్డి, మాడుగుల విక్రమ్ శర్మ, గడ్డల యాదగిరి ముదిరాజ్, అడ్వకేట్ శ్రీనివాస్ రెడ్డి, మెక్కొండ అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నిర్మాత బండ్ల గణేష్



**నందిగామ, జూన్ 05(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయనతోపాటు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి ఉన్నారు. తెలంగాణలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నిన్న ఫలితాలు వచ్చిన అనంతరం బుధవారం సీఎం రేవంత్ రెడ్డిని నిర్మాత బండ్ల గణేష్ తో పాటు కాశీనాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అదేవిధంగా అంతకుముందు ఆయా పార్లమెంటు నియోజకవర్గం ఎంపీలు, ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి సమావేశం జరిపిన నేపథ్యంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల ప్రస్తావన జరిగింది. ఈ సందర్భంగా కాశీనాథ్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సారీ చెప్పారు. అతి స్వల్ప మెజార్టీతో పార్లమెంటు స్థానం చేజారడం బాధగా ఉందని చెప్పడంతో సీఎం రేవంత్ రెడ్డి ఓదార్చారు. అదేవిధంగా ఇటీవలే అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన బండ్ల గణేష్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరాలు అడిగి తెలుసుకుని విష్ చేశారు. ఈ సందర్భంగా కాశీనాథ్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ రోజే ముఖ్యమంత్రిని కలవడం జరిగిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఎలాంటి విషయాలు లేవని సాధారణంగానే కలవడం జరిగిందని చెప్పారు.

# కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఘన విజయం పట్ల హర్షం

– బిజెపి గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు

– చేవెళ్ల మండల బిజెపి ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి



**చేవెళ్ల జూన్ 05(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో భాజపా అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల బిజెపి పార్టీ చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. భాజపా కార్యకర్తలందరి సమిష్టి కృషితో చేవెళ్ల పార్లమెంటు స్థానంలో భారీ మెజార్టీ సాధించగలిగామన్నారు. బుధవారం చేవెళ్లలో ఏర్పాటు చేసిన విలేఖ–రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భాజపా విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. మోడీ చరిష్మా వల్ల కేంద్రంలో బిజెపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వల్ల తెలంగాణలో అత్యధిక స్థానాలు భాజపా గెలుచుకోగలిగిందన్నారు. కేంద్రంలో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుండడం సంతోషించదగ్గ విషయం అన్నారు. భాజపాపై ఎంతోమంది అసత్యపు ప్రచారాలు చేసినప్పటికీ.. ప్రజలంతా వాటిని నమ్మలేదని.. ఎన్నికల ఫలితాలను చూస్తే అర్థం అవుతుందని తెలిపారు. మరోసారి దేశ ప్రజలంతా సమర్థవంతమైన నాయకులు మోడీకి మద్దతుగా నిలిచారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ గణనీయంగా పుంజుకుందని అధికార పార్టీకి ధీటుగా ఎంపీ స్థానాలను సాధించడంలో బిజెపి విజయం సాధించింది అన్నారు. రానున్న రోజుల్లో ఎన్నికలు ఏవైనా బిజెపి విజయం సాధిస్తుందన్నారు. చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన వంతు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రగతి రిసార్ట్‌లో

# మొక్కలు నాటిన ప్రగతి గ్రూప్ చైర్మన్ డాక్టర్ జీబికే రావు



**శంకర్ పల్లి జూన్ 05(ప్రజా జ్యోతి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శంకర్పల్లి మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామ శివారులో గల ప్రగతి రిసార్ట్ లో ప్రగతి గ్రూప్ చైర్మన్ డాక్టర్ జిబికే రావు, నవగ్రహవనం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో మాట్లాడుతూ నాటిన మొక్కలు గురించి వచ్చిన ప్రముఖులకు వివరిస్తూ ప్రతి ఒక్క మొక్క ఔషధానికి ఆహారానికి ఎంతో ప్రాధాన్యత ఉంటుందని కొన్ని సంవత్సరాలు తర్వాత చెట్టు పెరిగి పెద్దదైన తర్వాత ఎంతో అవసరం ఉంటుందని వివరించారు. అంతేకాకుండా మనం తినే ఆహారంలో కూడా ఎంతగానో అవసరం ఉంటుందని తినే ఆహారంలో ఎంతవరకు ఈ మొక్కలతో అవసరం ఉంటుందని ప్రతి ఒక్కరు మొక్కల గురించి తెలుసుకొని వాటి విలువను గుర్తుంచుకోవాలని ఉపయోగించుకోవాలని మనకు వచ్చే వ్యాధులను కూడా రాకుండా తినే ఆహారం వల్ల ఇబ్బందులు పడకుండా తోడ్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తెలుసుకుంటే వారింట్లో వారే వైద్యులు అవుతారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అజయ్ చంద్ర, డైరెక్టర్ శ్రీ రామ కృష్ణ, %ాూా% వేణుగోపాల్, డా. రామారావు మరియు ప్రగతి గ్రూప్ ఉద్యోగులు మరియు ప్రగతి రిసార్ట్ లో నివాసం ఉంటున్న ప్రముఖులు వారి పిల్లలతో హాజరు అయ్యి పలు రకాల చెట్లు నాటడం జరిగింది.



## కొండా విశ్వేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన

# మహేశ్వరం ఎంపిటిసి పోతర్ల సుదర్శన్ యాదవ్



**మహేశ్వరం, జూన్ 05,(ప్రజా జ్యోతి )** చేవెళ్ల ఎంపీగా 1,70,000 భారీ మెజారిటీతో గెలిచిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని మహేశ్వరం ఎంపిటిసి పోతర్ల సుదర్శన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంతో కష్టపడి బిజెపి ఎంపీ గెలుపు కోసం నిరంతరం శ్రమించి పార్టీని గెలిపించారని ఆయన అన్నారు. అందరూ కలిసి సమిష్టిగా పనిచేయడం వల్ల విజయం దక్కిందని సుదర్శన్ యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 8 ఎంపీ సీట్లు బిజెపి గెలవడం సంతోషంగా ఉందని ఇది శుభ పరిణామం అని సుదర్శన్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం బిజెపి పెద్దలు కార్యకర్తలు కలిసి తదితరులు పాల్గొన్నారు.

# కొండను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కేశపల్లి



**చేవెళ్ల జూన్ 05(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కొండ విశ్వేశ్వర్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ రాష్ట్ర కమిటీ సభ్యులు కేశపల్లి వెంకట్ రామ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... బిజెపి పార్టీకి మద్దతుగా నిలిచిన ప్రజలకు పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. దేశ సమగ్ర అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమని ప్రజలంతా బిజెపికి మద్దతుగా నిలిచారన్నారు. తెలంగాణలో బిజెపి పార్టీ 8 ఎంపీ స్థానాలు గెలుపొందడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# కొత్త లైన్స్ క్లబ్ చేరడానికి యువతకు ఆహ్వానం

– కందుకూరు లైన్స్ క్లబ్ చాటర్ సెక్రెటరీ తాళ్ల అంజయ్య

**మహేశ్వరం,(కందుకూరు) జూన్ 05, (ప్రజా జ్యోతి )** కందుకూరు మండలంలో 18 సంవత్సరాల క్రితం కందుకూరు పేరున లైన్స్ క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిందని కందుకూరు లైన్స్ క్లబ్ చాటర్ సెక్రెటరీ తాళ్ల అంజయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో సీనియర్స్ అధికంగా ఉన్నారు కావున యువత కోసం కొత్త లైన్స్ క్లబ్ ను కందుకూరు లో మరో కొత్త లైన్స్ క్లబ్ ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించడం జరిగిందని కావున సేవా భావం కలిగిన యువత ను లైన్స్ క్లబ్ లో చేరేందుకు ఆహ్వానిస్తున్నాం అని యు–వత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంజయ్య కోరారు. అందరికీ జీవితం ఒకటే ఉంటుంది. ఆ జీవితాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఇది చక్కని అవకాశం మనము ఎదగడానికి సమాజం ఎంతగానో తోడ్పడింది మరి మనం ఎదిగిన తర్వాత సమాజంలోని పేదలకు ఆకలి తీర్చడానికి విద్యార్థులకు మీతో సంపత్తి కలిగించడానికి మన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఇది చక్కని అవకాశం నాయకత్వ లక్షణాలతో యువత ఎదగడంతోపాటు సమాజానికి సేవ చేయడానికి యువత మీ అమూల్యమైన సమయం ఆర్థిక సహాయం టాలెంట్లు ఉపయోగించుకునే అవకాశం వచ్చింది మీకు తోడుగా సీనియర్ లైన్స్ క్లబ్ కందుకూరు ఎల్లవేళలా తోడుగా ఉంటుందని ఈ కొత్త క్లబ్ లో చేరాలనుకుంటున్న యువతి యువకులు కందుకూర్ క్లబ్ చాటర్ అధ్యక్షులు డాక్టర్ గడ్డం మహేంద్ర కుమార్ రెడ్డి 9848482646, మాజీ ఈనాడు రిపోర్టర్ ,కందుకూరు లైన్స్ క్లబ్ చాటర్ సెక్రెటరీ తాళ్ల అంజయ్య 9440996939 గార్లను ఫోన్లో గాని ప్రత్యక్షంగా గాని కలిసి మీ ఒపీనియన్ ని తెలియజేస్తూ ఈ అవకాశాన్ని కందుకూరు మండల యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని అంజయ్య కోరారు.



# ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు హర్షణీయం

**– మున్సిపల్ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం, జూన్ 5 (ప్రజాజ్యోతి):** భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి 2 లక్షల పై చిలుకు మెజారిటీతో గెలుపొందడం హర్షణీయమని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ దేవిడి గీతా వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుందని ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కొంత జాప్యం జరిగిందని, ఎన్నికల కోడ్ ముగియగానే అభివృద్ధి, సంక్షేమ పథకాలు వేగవంతంగా జరిగే అవకాశం ఉందన్నారు. మరోసారి భువనగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరడం హర్షించదగ్గ విషయమని చామల కిరణ్ కుమార్ రెడ్డి సారథ్యంలో పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ముమ్మరంగా జరగాలని వారు ఆకాంక్షించారు. ఎంపీగా ఆయనను ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ప్రజలంతా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారని స్పష్టం చేశారు.

# చింతపట్లలో ముగిసిన వేసవి శిక్షణ శిబిరాలు

**– ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఎస్సై వెంకటనారాయణ**



**యాచారం, జూన్ 05 (ప్రజాజ్యోతి):** చింతపట్లలో మనఊరు మనబడి స్థాపకులు మహ్మద్ సాబేర్ సార్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు కొనసాగిన ఉచిత వేసవి ఇంగ్లీషు తరగతుల శిబిరం, వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది. ముఖ్య అతిధులుగా ఎస్సై వెంకట నారాయణ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉచిత శిక్షణ శిబిరంలో నేర్చుకున్న అంశాలను వినియోగించుకోవాలని మెరుగైన ఆరోగ్యానికి ఆటల ఆవశ్యకతతోపాటు విద్యార్థులు ఉన్నతంగా ఎదిగాక సమాజాభివృద్ధికి ఏ విధంగా దోహదపడాలో వివరించారు. ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహించిన మన ఊరు మన బడి బృందాన్ని అభినందించారు. భవిష్యత్ లో ఇలాంటి కార్యక్రమాలకు తన వంతు సహకారం తప్పకుండా అందిస్తానని తెలిపారు. అనంతరం సాబేర్ మాట్లాడుతు శిక్షణ శిబిరాల్లో 60కి పైగా మంది విద్యార్థులు పాల్గొన్నారని అనుభవం గల ఉపాధ్యాయులు విద్యార్థులకు తరగతుల బోధనతో పాటు తను విధ్యార్థులకు వాలీబాల్ శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహించిన మన ఊరు మన బడి బృందాన్ని అభినందించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అనురుద్ర రెడ్డి మాట్లాడుతు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మన ఊరు మన బడి బృందాన్ని అభినందించారు. మన ఊరు మన బడి ఆధ్వర్యంలో ప్రభుత్వ బడుల్లో చదువుతూ పదిలో, ఇంటర్ లో రాణించిన విధ్యార్థులను శిక్షణ శిబిర విద్యార్థులకు తమ సేవలను అందించిన ఉపాధ్యాయులను ఎస్సై, సాబేర్ చేతుల మీదుగా సన్మానించారు. కార్యక్రమంలో సెక్రటరి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అంజయ్య, జహంగీర్, శ్రీకాంత్, శ్రీహరి, గ్రామ పెద్దలు ఇబ్రాహీం, సుధాకర్ రెడ్డి, భిక్షపతి, వేణు గ్రామస్తులు పాల్గోన్నారు.

# పిడుగుపాటుకు వ్యక్తి మృతి

**– మరొకరికి స్వల్ప గాయాలు**

**– షాబాద్ మండలం సంకేపల్లి గూడ గ్రామ పరిధిలో ఘటన**



**చేవెళ్ల జూన్ 05( ప్రజా జ్యోతి):–** పిడుగుపాటుకు వ్యక్తి మృతి చెందిన ఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల వివరాల ప్రకారం చేవెళ్ల మండలంలోని గుండాల గ్రామానికి చెందిన బేగరి వెంకటయ్య వయసు (52) సంవత్సరాలు, తండ్రి చిన్న బాలయ్య, అదే గ్రామానికి చెందిన తలారి నర్సింలు తండ్రి కృష్ణయ్య , ఇద్దరు కలిసి అవసరాల నిమిత్తం షాద్నగర్ వెళ్లి వస్తున్న క్రమంలో, షాబాద్ మండలంలోని సంకేపల్లిగూడ గ్రామం పరిసరాల ప్రాంతంలోకి రాగానే వర్షం మబ్బులు భారీగా కమ్ముకోగా పొలంలో చెట్టు కింద వెళ్లి కూర్చున్నారు. అంతలోనే ఉరుములు మెరుపులతో వర్షం కురవగా పిడుగు పడి బేగారి వెంకటయ్య (52) అక్కడికక్కడే మృతి చెందాడు. మరోకరికి స్వల్ప గాయాలయ్యాయి. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

# పర్యావరణం బాగుంటేనే ప్రజలంతా క్షేమం

**– ఎంపీపీ కొప్పు సుకన్య భాష**



**యాచారం, జూన్ 05 (ప్రజాజ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ద్వారా అమృత్ సరోవర్ పథకం కింద మండల పరిధిలోని మల్కీజుగుడలో బుధవారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష పాల్గొని మొక్కలు నాటారు. ఎంపీపీ మాట్లాడుతూ..పెరుగుతున్న నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు భూగర్భజలాలు అడుగంటిపోకుండా నీటి లభ్యత సౌకర్యాలు మెరుగుపరచడమే ఈ పథకం లక్ష్యమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా భావించి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పర్యావరణం బాగుంటేనే ప్రజలందరు క్షేమంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దేరంగుల శారద శంకర్, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# నేను బిఆర్ఎస్ సీనియర్ లీడర్ని

**– ఎవరేం చేసుకుంటారో చేసుకోండి – కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే నాకేంది!?**

**– మున్సిపల్ కమిషనర్ కనుసన్నల్లో అక్రమ షెడ్లు నిర్మాణాలు**

**– కావాలంటే ముష్టి పడేస్తాను తీసుకొని వెళ్లండి**

**– మీడియా ప్రతినిధులను కూడా బేధిరిస్తున్న ఆ పెద్దాయన**

**– ఇది నాగారం మున్సిపల్ మూడో వార్డులో**

**అక్రమ షెడ్ల నిర్మాణం చేస్తున్న నిర్మాణదారుడి నిర్వాహకపు మాటలు**






**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజా జ్యోతి జూన్ 05:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఏదేచ్చగా అక్రమ నిర్మాణాలకు నెలవుగా మారుతుంది. ఏమన్నా అంటే నేను 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిని నన్నెవరూ ఏం చేయలేరు అనే ఒక హుకుం తో కాంగ్రెస్ గవర్నమెంట్ లో తన పెత్తనాన్ని చెలయిస్తున్నాడు... నాగారం మున్సిపాలిటీ పరిధిలో అంతులేని విధంగా అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్న ఎవరు నోరు మెదపకపోవడం విడ్డూరంగా కనిపిస్తోంది. ఇక వివరాల్లోకెళితే నాగారం మున్సిపాలిటీ మూడవ వార్డు రాంపల్లి నుండి చర్లపల్లి వెళ్లే మెయిన్ రోడ్డు పక్కన పెట్రోల్ బంకు ఉంది దాని ప్రక్కనే భారీ ఎత్తున అక్రమ షెడ్ నిర్మాణాలు జరుగుతున్నాయి.. ఇదేంటని ప్రశ్నించిన మీడియా ప్రతినిధులను కూడా కావాలంటే రెండు బెడ్డు ముక్కలు పడేస్తాం తినేసి వెళ్ళండి అనే విధంగా తన అవినీతి బుద్దిని చూపుతున్నాడు. ఆ పెద్దమనిషి... పాపం జర్నలిస్టులు అంటే తాను వేసే కుక్క బిస్కెట్లకు వత్తాసు పలుకుతారు అని అనుకున్నాడు ఏమో తెలియదు కానీ సదరు అక్రమ షెడ్ల నిర్మాణదారుడు బిఆర్ఎస్ పార్టీలో చాలా సీనియర్ నాయకుడట... మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు తనను ఎవరు ఏం చేయలేరు కాదు కాదు ఎవరు ఏం పీ.. లేరు అనే విధంగా తన మాట తీరు తన ప్రవర్తన తన హుకుమ్ చూస్తే నిజంగా కాంగ్రెస్ గవర్నమెంట్ లో ఉన్నామా లేదంటే బిఆర్ఎస్ గవర్నమెంట్ లో ఉన్నామా అనే ఆశ్చర్యానికి లోనవక తప్పదు... ఏది ఏమైనా అక్రమంగా షెడ్ల నిర్మాణం చేయడం దేనికి సంకేతం!? అది పెట్రోల్ బంక్ పక్కనే భారీ ఎత్తున అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో ఈ షెడ్ల లో నివసించే ప్రజలు అనుకోని విధంగా మంటలు చెలరేగితే పెట్రోల్ బంక్ పక్కనే ఉండడం భారీ ప్రమాదాలకు చోటు చేసుకునే విధంగా ఉందని స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు... ఇంత బహిరంగంగా నిర్లజ్జగా నిసిగ్గుగా అక్రమ షెడ్ల నిర్మాణాలు నిర్మిస్తున్న తాను వేసే కుక్క బిస్కెట్లకు మీడియా ప్రతినిధులు తలవంచుతారు అనుకున్నాడు ఏమో తెలియదు కానీ, అధికారులు మాత్రం జంకుతున్నారేమోననే సందేహం నెలకొంది. అధికారుల దృష్టికి తీసుకున్నా పట్టించుకోవడంలేదు అని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.సదురు నిర్మాణధరుడు నన్నేమి చేయలేరు, మీరు ఏం చేసుకుంటారు చేసుకోండి అంటూ తన హుకుం చెలాయిస్తున్నాడు... ఈ విషయాన్ని సంబంధిత జిల్లా కలెక్టర్ కి చేరవేసే విధంగా వార్త కథనాలను ప్రచురించాలని స్థానికులు కోరుతున్నారు... ఇప్పటికైనా ఉన్నతాధికారులు కలెక్టర్ దీనిపై దృష్టి సారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మీర్పేటలో దారుణం: మీర్పేటలో మహిళా దారుణ హత్య

– కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మీర్పేట పోలీసులు

**మహేశ్వరం,(బాలాపూర్) జూన్ 05, (ప్రజా జ్యోతి )** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం మీర్పేట మున్సిపల్ పరిధిలో దారుణ హత్య జరిగింది. కూతురినిచ్చిన కుటుంబంతో ఉన్న కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి వియ్యపురాలిని దారుణంగా హత్య చేశాడు. కూతురును చూడడానికి వచ్చి వియ్యపురాలి తలపై సుత్తితో దాడి చేసి కడతేర్చాడు. ఈ సంఘటన మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం మీర్పేట మున్సిపల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహేశ్వరం మండలం కెసి తాండాకు చెందిన జరావత్ ప్రభు (45) రెండేళ్ళ క్రితం తన కూతురిని అల్మాస్గూడ వినాయక హిల్స్ లో నివస్తున్న కొర్ర జయరాంతో వివాహం జరిపించాడు. అయితే అప్పటి నుండి అల్లుడి కుటుంబంతో ప్రభుకు విభేదాలు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా మంగళవారం మధ్యాహ్నం తన భార్య శాంతితో కలిసి కూతురును చూడానికి వచ్చిన తండ్రి ఆ సమయంలో అల్లుడి తల్లి అయిన వియ్యపురాలు కొర్ర లలితతో గొడవ పడ్డాడు దీంతో కోపం పట్టలేని ప్రభు ఆమెను తోసివేయగా కింద పడింది. అనంతరం ఆమెపై సుత్తితో దాడి చేసి తలపై బలంగా కొట్టాడు దీంతో లలిత అక్కడికక్కడే మృతి చెందింది. హత్య జరిగిన సమాచారం అందుకున్న మీర్పేట్ ఇన్స్పెక్టర్ కాశీ విశ్వనాథ్ సిబ్బందితో కలిసి సంఘటనా ప్రాంతానికి టీంతో దర్యాప్తు ప్రారంభించారు. పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మీర్ పేట పోలీసులు తెలిపారు.



# కోర్ట్ ధిక్కారం కేసులో ఉన్నతాధికారులకు జరిమానా



**శివ్వంపేట ప్రజాజ్యోతి** న్యాయస్థానం ముందు అందరూ సమానమే,,,, నేరస్తులకు సహకరిస్తే శిక్ష తప్పదు అని రుజువు చేసిన సంఘటన,శివ్వంపేట మండలం సికింద్లపుర్ గ్రామంలో డా.కరుణాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు 50 ఎకరాల 20 గుంటల భూమి తీసుకొని అభివృద్ధి కోసం మెస్సేర్స్ ఇష్టా బిల్డర్స్ అండ్ డెవలపర్స్ కు విల్లా ప్రాజెక్ట్ గా అభివృద్ధి చేసేందుకు ఒప్పందం చేసుకున్నారు,ఒప్పందం గడువు ముగియడంతో కరుణాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు,ఇష్టా బిల్డర్స్ అండ్ డెవలపర్స్కు మధ్య వివాదం తలెత్తింది,ఈ వివాదంలో ఒక వర్గం వారికి సహకరించి భూ యజమానులను భయభ్రాంతులకు గురిచేసి వారి తోటలోని మామిడికాయలను తీసుకోవడం లో సహకరించిన,(గతంలో శివంపేట పోలీస్ స్టేషన్ లో) ఎస్సై రవికాంతరావు,తూప్రాన్ డిఎస్పి యాదగిరి రెడ్డి లకు బుధవారం నాడు ఉన్నత న్యాయస్థానం (కోర్టు) ఒక్కొక్కరికి 2000 రూపాయలు చిరుమాన విధించింది,అలాగే ఇష్టా బిల్డర్స్ అండ్ డెవలపర్స్కు జి సందీప్ మరియు నిఖిల్ రెడ్డి లకు ఒక నెల జైలు శిక్ష,50వేల చిరిమానా విధించడం జరిగింది,ఇదే కేసులో పోలీస్ ఉన్నతాధికారులు ఎస్సై రవికాంతరావుపై క్రమశిక్షణ చర్యలు తీసుకుని సస్పెండ్ చేసినట్టు తెలిసింది,

# ఘనంగా మండల కో ఆప్షన్ మెంబర్ లాయక్ జన్మదిన వేడుకలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి** శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన మండల కో ఆప్షన్ మెంబర్ లాయాక్ బాయ్ జన్మదిన వేడుకలు బుధవారం నాడు వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి,బాబురావు,మాజీ వైస్ ఎంపీపీ ఆంజనేయులు,దుర్గం రమేష్,దంతాన్ పల్లి రమేష్,వీరేశం, వెంకటేశం,ఉన్నారు,



# పర్యావరణ పరిరక్షణకు నిరంతరం స్ఫూర్తినిద్దాం

– గ్రామాల్లో పర్యావరణ దినోత్సవ ప్రతిజ్ఞ



**యాచారం, జూన్ 5 (ప్రజాజ్యోతి)**బీ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద పర్యావరణ పరిరక్షణ కృషిలో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా అమృత సరోవర్ పని ప్రదేశంలో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈనెల 5 నుంచి 12 వరకు క్లీన్ అండ్ గ్రీన్ వీక్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అయ్యవారిగూడెం, కొత్తపల్లి, కుర్మిద్దలో బుధవారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఇతర అధికారుల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ నిర్వహించారు. 'పర్యావరణాన్ని పరిరక్షించడంలో రోజువారి జీవితంలో సాధ్యమయ్యే మార్పులు తీసుకువస్తానని పర్యావరణకు అనుకూలమైన ప్రవర్తన అలవాట్ల ప్రాముఖ్యత గురించి నా కుటుంబం, స్నేహితులు ఇతరులకు స్ఫూర్తినిచ్చేందుకు నేను పూనుకుంటాను' అని ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు ఆయా గ్రామాల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ చెట్లను నాటడం అలవర్చుకోవాలి

– భవాని ఉత్సవ కమిటీ సభ్యులు



**శివ్వంపేట ప్రజాజ్యోతి** పర్యావరణ దినోత్సవ సందర్భంగా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపులో విద్యార్థుల చేత మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజున ఒక మొక్కను నాటుతూ సంరక్షించాలని పిల్లలకు సూచించాము. ఈ కార్యక్రమంలో బొంది శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ దాసరి నర్సమ్మ, దుర్గయ్య, శ్రీధర్ గౌడ్, బండారి వైష్ణవి, కావేరి, దాసరి మానస, మంగలపర్తి వర్శిత, పిల్లి భార్గవి, గుళ్లయగారి హారిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రకృతిని ప్రేమించండి పర్యావరణాన్ని రక్షించండి

– జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** ప్రకృతిని ప్రేమించండి పర్యావరణాన్ని రక్షించండని జిల్లా కె . సాయి రమాదేవి అన్నారు. జిల్లా న్యాయసేవాధికారసంస్థ, సిద్ధిపేట అధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్, జిల్లా న్యాయసేవాధి కారసంస్థ కే. సాయి రమాదేవి కోర్ట్ భవనములో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి, కోర్టు నుండి విక్టరీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఇంట్లో మొక్కలని పెంచాలని తెలిపారు. ఎందుకంటే అవి తిరిగి మనలని రక్షిస్తాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని తెలిపారు. మన చెట్లను మనమే నర్కొన్ని వాయు కాలుష్యంలో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వము అన్ని సమస్యలు పరిష్కరించదు అని తెలిపారు. చెట్లను నరకడం వలన తెలంగాణ రాష్ట్రంలో ఎండలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని తెలిపారు. మన ఇంట్లోనే కూరగాయలు పండిచుకొని తినడము వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. పర్యావరణాన్ని రక్షించడము ప్రతి ఒక్కరు భాద్యత అని అన్నారు. కోర్టు భానవములో ఇంకుడు గుంతలను త్రవ్వించడం జరిగింది. ఈ కార్యక్రములో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ స్వాతి రెడ్డి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి మిలింద్ కాంబ్లే, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పీ. చందన, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి వి. శ్రావణి యాదవ్, ప్రెసిడెంట్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ప్రసన్న రాణి, సీనియర్ న్యాయవాదులు హరిచంద్ర, పత్రి ప్రకాష్, బాబు రావు, ఏం. సత్య నారాయణ, ఎస్. ఆత్మ రాములు, వర్కోలు రాజలింగం, వి. శ్రీశైలం, వెంకటేశ్వర్ రావు, న్యాయసేవ సిబ్బంది ఎల్. మధు-సూదన్ రెడ్డి, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రైవేటు పాఠశాల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

– అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలలని సీజ్ చేయాలి

– ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ దత్తు రెడ్డి




**సంగారెడ్డి జిల్లా, (సూర్య దిశ ), జూన్ 05,జహీరాబాద్ :**నియోజకవర్గ పరిధిలోని ప్రయివేట్ పాఠశాల అధిక ఫీజులు, అనుమతులు లేని పాఠశాలల పై చర్యల కోరుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య సంగారెడ్డి జిల్లా కన్వీనర్ దత్తు రెడ్డి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల విద్య వ్యాపారని అరికట్టాలని, ప్రైవేటు పాఠశాల ఫీజు దోపిడిని నియంత్రించాలని, పుస్తకాలు,యూనిఫాం స్టేషనరీ విక్రయిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని,మరియు అడ్మిషన్ రిజిస్ట్రేషన్,సెక్యూరిటీ ఫీజుల పేరుతో వేలాది రూపాయలు దండుకుంటున్న ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి ఎంఈఓకి వినతిపత్రం అందజేశారు. మండల విద్యాధికారి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో అఖిల భారత విద్యా సమాఖ్య ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

# వెండి కిరీటం బహుకరణ



పాపన్నపేట,జూన్ 05(ప్రజాజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.హైదరాబాద్ వనస్థలిపురం కు చెందిన కానుగుల అరవింద్ కుటుంబ సభ్యులు మంగళవారం దేవస్థానానికి 575 గ్రాముల వెండి కిరీటం బహుకరించారు.ఈఓ కార్యాలయంలో అందజేశారు. దాతలను ఆలయ సిబ్బంది,ల క్ష్మినారాయణ,ప్రతాప్ రెడ్డి అభినందించారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపీ సురేష్ శెట్కార్



నారాయణ్ ఖేడ్ జూన్ 05(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీని జహిరాబాద్ ఎంపీ అభ్యర్థిగా గెలుపొందిన సురేష్ శెట్కార్ మర్యాదపూర్వకంగా కలిశారు. సురేష్ శెట్కార్ ను రేవంత్ రెడ్డి అభినందించారు. ఇందులో మంత్రి దామోదర్ రాజానర్సింహా, జూకల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతరావ్, జహిరాబాద్ ఇంచార్జి చంద్రశేఖర్ రావ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్, పీసీసీ సభ్యులు కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్



రాయపోల్ జూన్ 5 ప్రజా జ్యోతి.. రాయపోల్ మండల కేంద్రానికి చెందిన ఉమ్మడి మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకింది మంజూరు మంగళవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ బుధవారం రాయపోల్ లో మంజూరును పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన మంజూరు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ మాట్లాడుతూ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా తాము వెంటనే స్పందించి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామన్నారు. గత 30 సంవత్సరాల నుంచి పదవి ఉన్నా లేకున్నా పేదల పక్షాన ఉంటూ కృషి చేయడం జరుగుతుందన్నారు. పేదలకు సేవ చేయడంతోనే సంతోషం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాగా రాయపోల్ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాల సత్తయ్య కుటుంబానికి పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పేదలకు ఎలాంటి ఆపద వచ్చిన తనకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే పార్టీలకు అతీతంగా మానవత్వమే లక్ష్యంగా పనిచేస్తూ పేదల పక్షాన ఉంటామని పేర్కొన్నారు.కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ రాయపోల్.. రాయపోల్ మండల కేంద్రానికి చెందిన ఉమ్మడి మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకింది మంజూరు మంగళవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ బుధవారం రాయపోల్ లో మంజూరును పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన మంజూరు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ మాట్లాడుతూ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా తాము వెంటనే స్పందించి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామన్నారు. గత 30 సంవత్సరాల నుంచి పదవి ఉన్నా లేకున్నా పేదల పక్షాన ఉంటూ కృషి చేయడం జరుగుతుందన్నారు. పేదలకు సేవ చేయడంతోనే సంతోషం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాగా రాయ-పోల్ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాల సత్తయ్య కుటుంబానికి పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పేదలకు ఎలాంటి ఆపద వచ్చిన తనకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే పార్టీలకు అతీతంగా మానవత్వమే లక్ష్యంగా పనిచేస్తూ పేదల పక్షాన ఉంటామని పేర్కొన్నారు.

# ఉపాధి హామీ కూలీ మృతి

– బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి – తాజా మాజీ సర్పంచ్ వేమ జనార్ధన్



దౌల్తాబాద్ రాయపోల్ జూన్. 5 (ప్రజా జ్యోతి.) మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేసేందుకు వెళ్లిన కూలీ మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని చెట్ల నర్సం పల్లి గ్రామానికి చెందిన పస్సుల అనిత (34) రోజు లాగే. గ్రామంలో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పనులకు వెళ్లింది. పనిచేస్తుండగానే బురుగులు కకుతూ అక్కడికక్కడే మృతి చెందింది అనితకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తే దీపిక,దీక్ష, అనాధలయ్యారు తల్లి ఉదయం పూట జాతీయ ఉపాధి పని చేసుకుటు మిగతా సమయంలో కూలి పనులు చేస్తూ పిల్లలను పోషిస్తూ ఉండేదని గ్రామ-స్తులు తెలిపారు. వెంటనే ప్రభుత్వమే ఆదుకోవాలంటూ గ్రామస్థులు కోరారు.

# గ్రామ పంచాయితీల నిర్వహణకు నిధులివ్వండి

– ఎంపీడీవోకి పంచాయతీ కార్యదర్శుల వినతి



కోహెడ, జూన్ 05(ప్రజా జ్యోతి) గ్రామ పంచాయతీల నిర్వహణకు నిధులు విడుదల చేయాలని కోరుతూ మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు బుధవారం ఎంపీడీవో కృష్ణయ్య మరియు ఎంపీవో సురేష్ కి మండల పరిషత్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ...నాలుగైదు నెలల నుంచి గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విడుదల కాకపోవడంతో తమపై ఆర్థిక భారం పడుతోందన్నారు. సిబ్బంది వేతనాలు కల్పించలేక పోతున్నామని, అధికారులకు వెంటనే సమస్య తీవ్రతను అర్థం చేసుకొని వెంటనే గ్రామ పంచాయతీలకు రావలసిన బకాయిలు అన్నిటిని విడుదల చేసి గ్రామాలను ఆదుకోవాలని కోరారు. ప్రతినెల చెల్లించాల్సిన సిబ్బంది వేతనాలు,కరెంటు బిల్లులు, ట్రాక్టర్ నిర్వహణ,మంచినీటి పంపిణీ,పారిశుధ్యం సంబంధించిన అవసరాలు తమ సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని నిర్వహణ చేస్తున్నామని,గ్రామ పంచాయతీల నిర్వహణ భారంగా మారిందన్నారు. ప్రస్తుతం ప్రత్యేకాధికారుల పాలన కొనసాగు తోందన్నారు. గతంలో అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్‌లు చేసేవారని, ఇప్పుడు అలాంటి అవకాశం లేదని పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎంపీడీవో హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు అందరు పాల్గొన్నారు.

# ఏపీ ప్రజలు చారిత్రా త్మకమైన తీర్పు ఇచ్చారు: టీడీపీ

– వెంకటేశ్వర స్వామి ఆలయంలో టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు

– 111 కొబ్బరి కాయలు సమర్పించిన టీడీపీ నాయకులు






మల్కాజిగిరి, జూన్ 5, (ప్రజాజ్యోతి): ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి భారీ మెజారిటీతో అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నందుకు బుధవారం మల్కాజిగిరి నియోజకవర్గం గౌతం నగ ర్ డివిజన్ లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో టీడీపీ నాయకులు విశేష పూజ చేయించి 111 కొబ్బరి కాయలను సమర్పించా రు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడు తూ...టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయు డు సమర్థవంతమైన నాయకుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ, కూటమి అభ్యర్థులను గెలిపిం చి రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మకమైన ప్రజాతీర్పును ఇచ్చారన్నారు. ప్రజలు ఒక సునామీలా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి నట్లు తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు గత ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన నిలబడి నారాచంద్రబాబు నాయుడుకు అండగా ఉండి, అనేక పోరాటాలు చేసి రాష్ట్రంలో మళ్ళీ తమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే విధం గా ఎంతో కృషి చేశారని కొనియాడారు. 74 ఏళ్ళ వయస్సులో నారా చంద్ర బాబు నాయుడు రాష్ట్రం కోసం పరితపిస్తున్న తీరు ను ప్రజలు అర్థం చేసుకు న్నారని తెలిపారు. మంచి పాలన కోసం ప్రజలు, టీడీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించే విధం గా ఓట్లు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వై.సుధాకర్ రెడ్డి, పితాని సత్యనారా యణ, చింతల నరేష్ ముదిరాజ్, పలకల ప్రణ య్ చంద్ర, నర్సింగ్ రావు, రాజయ్య, అనూష, రాధిక, విల్సన్ ప్యాట్రిక్, టీడీపీ కార్యకర్తలు, అభి మానులు పాల్గొన్నారు.